## తరిగిపోతున్న ప్రాణదాతల ఆయుష్షు



వివరాలు 04లో..


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
గురువారం
22-02-2024

వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


# వందేండ్ల భవిష్యత్‌కు ప్రణాళికలు

## పెట్టుబడులకు సర్కారు రక్షణ: సీఎం రేవంత్‌రెడ్డి

- అభివృద్ధి మీదే ఫోకస్ పెట్టాం..
- జహీరాబాద్‌లో నిమ్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్..
- ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్యలో డ్రైపోర్టులు
- ఫార్మా విలేజ్‌లు డెవలప్ చేసి సౌకర్యాలు కల్పిస్తాం..
- సీఐఐ విద్య, నైపుణ్యాభివృద్ధి సమావేశంలో సీఎం రేవంత్



హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి21:

**తెలంగాణ రాష్ట్ర వందేండ్ల భవిష్యత్‌ను** దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతామని అన్నారు. తమ ఫోకస్ అంతా అభివృద్ధిపైనే పెట్టామని అన్నారు. ఇందుకోసమే కేంద్ర మంత్రులతో భేటీ అయినట్టు చెప్పారు. రాష్ట్రంలో పెట్టబడులు పెట్టే వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కొత్త ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. అలాగే ఏ స్థాయిలో ఉన్నవారైనా తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవచ్చన్నారు. వారి ఆలోచనలను కూడా అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సీఐఐ విద్య, నైపుణ్యాభివృద్ధి సమావేశానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. అపారమైన అనుభవం ఉన్న పారిశ్రామిక వేత్తలు తమ మిగతా 2లో..

### ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం

- కోస్గిలో రూ.4,369 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మహిళా సంఘాలతో ముఖాముఖిలో సిఎం రేవంత్



## ఆరు గ్యారంటీలపై స్పష్టత ఇవ్వండి

- నిధులు ఎలా సమకూరుస్తారో ప్రజలకు చెప్పండి
- ఆర్టీసీ బస్సులో ఫ్రీ జర్నీతో జీవితాలు మారవు
- మహాలక్ష్మి కింద 2500 ఎప్పుడు ఇస్తారు
- బిఆర్ఎస్ ఓడినా పెద్దగా నష్టం లేదు
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి21:

ఆరుగ్యారెంటీలను ఎలా అమలు చేస్తారో..వాటికి నిధులు ఎలా సమకూరుస్తారో చెప్పాలని కేంద్రమంత్రి, బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ వద్ద ప్రణాళిక లేదన్నారు. ఈసందర్భంగా తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కీలక మిగతా 2లో..



## ప్రభుత్వాన్ని పడగొడతారా?

- టచ్‌చేసి చూడండి తెలుస్తుంది
- భువనగిరికి 200 కోట్లు ఇవ్వలేని అసమర్థుడు
- గడ్కరీని కలసి ఆర్ఆర్ఆర్‌కు నిధులు అడిగాం
- రాష్ట్రం కోసం ప్రధాని మోడీని కూడా కలుస్తాం
- కిషన్‌రెడ్డికి కోమటిరెడ్డి సవాల్

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి21:

ప్రభుత్వాన్ని పడగొడ్తమన్నట్టుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్ అయ్యారు. టచ్ చేసి చూడు.. నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. మిగతా 2లో..





## గృహిణిని తక్కువ చేయరాదు

- ఆమె సేవలు వెలకట్టలేనివి..
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

కెరటం న్యూస్, న్యూఢిల్లీ-ఫిబ్రవరి21:

**ఇంటిపని, వంటపని చేస్తూ సమయానికి** కుటుంబానికి ఏం కావాలో అది అందిస్తూ చక్కగా ఇంటిని నిర్వహించే భార్య సేవలు వెలకట్టలేనివని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆమె సేవలను డబ్బు కోణంలో చూడడం తగదని పేర్కొంది. ఓ యాక్సిడెంట్ కేసు విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 2006లో ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. ఆమె ప్రయాణిస్తున్న వాహనానికి బీమా సౌకర్యం లేకపోవడంతో వాహన యజమాని ఆమెకు పరిహారం చెల్లించాల్సి వచ్చింది. కేసును మిగతా 2లో..

## ఢిల్లీలో మరోమారు ఉద్రిక్తత

- రైతుల చలో ఢిల్లీలో బాష్పవాయు ప్రయోగం
- చర్చలకు సిద్ధం అన్న కేంద్రమంత్రి అర్జున్ ముండా

న్యూఢిల్లీ, కెరటం న్యూస్-ఫిబ్రవరి21:

హస్తినలో మళ్లీ టెన్షన్ వాతావరణం నెలకొంది. రైతుల చలో ఢిల్లీ ఆందోళన బుధవారంనుంచీ మళ్ళీ ప్రారంభం కావడంతో శంభు సరిహద్దుల వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సరిహద్దుల వద్ద మోహరించిన మిగతా 2లో..



### లిక్కర్ కేసులో కవితకు మరోమారు నోటీసులు

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి21:

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 28న విచారణకు హాజరు మిగతా 2లో..





## మేడారంలో భక్తుల కోలాహలం

- జంపన్న వాగులో పుణ్యస్నానాలు..

ములుగు, కెరటం న్యూస్, -ఫిబ్రవరి21:

**మేడారం జాతరకు వచ్చిన భక్తులతో** జంపన్నవాగు జన సంద్రమైంది. మేడారం వన దేవతల దర్శనానికి వచ్చిన భక్తులు మొదట జంపన్నవాగు వద్దకు చేరుకుని అక్కడ పుణ్య స్నానాలు ఆచరించారు. భక్తులతో జంపన్న వాగు ఇరువైపులా కిక్కిరిసిపోయింది. పుష్కలంగా నీరు ఉండడంతో కొంత మంది భక్తులు జంపన్న వాగులో, మరి కొంతమంది భక్తులు జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ వద్ద స్నానాలు చేశారు. మిగతా 2లో..



## ప్రఖ్యాత న్యాయకోవిదుడు నారీమన్ మృతి

- సంతాపం తెలిపిన ప్రధాని మోడీ తదితరులు

న్యూఢిల్లీ, కెరటం న్యూస్-ఫిబ్రవరి21:

భారత ప్రఖ్యాత న్యాయనిపుణుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలి ఎస్ నారిమన్ (95) బుధవారం కన్నుమూశారు. ఢిల్లీలో ఆయన వార్ధక్యంతో మిగతా 2లో..



## వారంలో ఫ్రీ కరెంట్..

## రూ.500కే సిలిండర్

- సొంత నియోజకవర్గం కొడంగల్‌లో తొలిసారి పర్యటన
- రూ.4,369 కోట్ల విలువైన 20 అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మార్చి 15న రైతు బంధు, రైతు భరోసా అమలు చేస్తామని ప్రకటన
- రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం..

2



## మేడారంలో భక్తుల కోలాహలం

(మొదటి పేజీ తరువాయి..)

ఇసుక వేస్తే రాలనంత భక్త జనంతో జంపన్నవాగు ప్రాంతం సందడిగా మారింది. పుణ్యస్నానాలు ఆచరించిన వారు గద్దెల వద్దకు చేరుకునేందుకు కూడా బాగా సమయం పడుతోంది. క్యూలైన్లు కిక్కిరిసి పోయాయి. గంటల తరబడి క్యూలైన్లో నిలుచోవాల్సి వస్తోందని భక్తులు తెలిపారు. మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ మహా జాతర దృష్ట్యా ములుగు, భద్రాది కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో ఇసుక విక్రయాలను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ తెలిపింది.

## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నోటీసులు

కెరటం న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి21: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 28న విచారణకు హాజరుకావాలంటూ ఆ నోటీసుల్లో సీబీఐ పేర్కొంది.గతంలోని కవిత నుంచి వాంగ్మూలం రికార్డు చేయగా.. తాజాగా మరోసారి నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసుపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నేతలు పలువురు ఇప్పటికే జైలు శిక్ష అనుభవిస్తున్నారు.

## ప్రభుత్వాన్ని పడగొడతారా?

(మొదటి పేజీ తరువాయి..)

బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భువనగిరి ఖిల్లా మీద రోప్ వేసుకుందామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని రూ. 200 కోట్లు అడిగితే కనీసం స్పందించలేదన్నారు. నాలుగేండ్ల నుంచి ఫైల్ దగ్గర పెట్టుకొని సొంత రాష్ట్రానికి కనీసం రూ. 200 కోట్లు తేలేని మంత్రి కిషన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కేబినెట్ లో ఉంటూ కనీసం రూ. 200 కోట్ల నిధులు ఇవ్వలేక పోయారని, తాము వెళ్లి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రూ. 3 వేల కోట్ల పనులు తెచ్చుకున్నామన్నారు. అభివృద్ధి పనుల కోసం అవసరమైతే ప్రధాన మంత్రిని కూడా కలుస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి రాలేదని అన్నారు. రెండు మూడు రోజుల్లో మరో రెండు హామీలను అమలు చేయబోతున్నామని చెప్పారు. ఎన్నికలకు ముందు మోదీ మాట్లాడిన స్పీచ్ ఆడియోలు తన వద్ద ఉన్నాయని, 20 కోట్ల ఉద్యోగాలిస్తానన్న ప్రధాని ఇచ్చారా.. అని ప్రశ్నించారు. బ్లాక్ మనీ తెస్తానన్నప్రధాని తెచ్చారా..ఓ వైపు ఢిల్లీలో రైతులు ధర్నా చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు. రూ. 500 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర రూ. 1200 చేరిందని అన్నారు. నమామి గంగాకు కేంద్రం రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసిందని, హైదరాబాద్ లోని మూసీకి నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేసుల నుంచి తప్పించుకునేందుకే బీఆర్ఎస్, బీజేపీతో లోపాయికారి ఒప్పందం చేసుకుందని విమర్శించారు. అందులో భాగంగానే కేసీఆర్ ఢిల్లీ వెళుతున్నారని అన్నారు. శత్రువైన మోదీ దగ్గరికి కేసీఆర్ వెళ్లిన కేటీఆర్ ను ఆశీర్వదించండి అని అడిగారంటే ఇద్దరి మధ్య దోస్తానా కుదిరినట్టేనన్నారు. తమ ఢిల్లీ పర్యటన విజయవంతం అయిందని... తెలంగాణ రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు నిధులు కేటాయిస్తానని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ పూర్తి అయితే హైదరాబాద్‌తో పాటు తెలంగాణ 50 శాతం కవర్ అవుతుందని.. హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయిని అన్నారు. రైల్వే ప్రాజెక్టుకు కూడా హామీ ఇచ్చారని.. ఇక పనులు మొదలవుతాయని తెలిపారు. నల్గొండ రింగ్ రోడ్డుకు రూ.700కోట్లు ఇస్తామని అన్నారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు మోడీని ఇక్కడ తిడతారు అక్కడ కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భువనగిరి అభివృద్ధికి నిధులు ఇవ్వమంటే ఇవ్వలేదని.. కిషన్ రెడ్డి తెలంగాణకు నిధులు తేలేని అసమర్థుడని వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి తమ ప్రభుత్వాన్ని కూలగొడతాం అంటున్నారని.. కాంగ్రెస్‌ను టచ్ చేస్తే అప్పుడు తామేంటో చూపిస్తామని హెచ్చరించారు. వచ్చే ఐదేళ్లలో తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ అపాయింట్ మెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగారని.. త్వరలో మోడీని కలుస్తామని చెప్పారు. సీఆర్ఎఫ్ కింద ప్రపోజల్ పంపామని.. రూ.800 కోట్లు విడుదల అవుతున్నాయని తెలిపారు. అవసరం లేకున్నా పంజాబ్, హర్యానాలో డబ్బులు ఖర్చు పెట్టి దుబారా చేశారని మండిపడ్డారు. కేఆర్ఎంబీ అంటే ఏంటిదో బీఆర్ఎస్ వాళ్లకు తెలియదన్నారు. కేఆర్ఎంబీకి రూ.200 కోట్లు, జీఆర్ఎంబీకి రూ.200కోట్లు మెయింటెనెన్స్‌కు ఇస్తామని చెప్పారన్నారు. నీళ్ల విషయంలో నల్లగొండను మోసం చేసినందుకు 11 చోట్ల ప్రజలు ఓడగొట్టారన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఒక్క సీటు గెలవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రఖ్యాత న్యాయకోవిదుడు నారీమన్ మృతి

(మొదటి పేజీ తరువాయి..)

తుదిశ్వాస విడిచారు. నారిమన్‌కు న్యాయవాదిగా 70 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. నారిమన్ 1950లో మొదట బాంబే హైకోర్టు నుంచి న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 1961లో సీనియర్ అడ్వకేట్‌గా ఎంపికయ్యారు. 70 ఏళ్ల పాటు న్యాయవాద వృత్తిని చేపట్టారు. 1972లో సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. దీని తర్వాత ఆయన భారత అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులయ్యారు. నారిమన్ తన విశేష కృషికి జనవరి 1991లో పద్మభూషణ్, 2007లో పద్మవిభూషణ్ అవార్డులు కూడా అందుకున్నారు. నారిమన్ సీనియర్ న్యాయవాదితో పాటు, 1991 నుంచి 2010 వరకు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఉన్నారు. దీంతో పాటు అతను అంతర్జాతీయ స్థాయిలో కూడా పనిచేశారు. నారిమన్ 1989 నుంచి 2005 వరకు ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ వైస్-ఛైర్మెన్‌గా ఉన్నారు. అతను 1995 నుంచి 1997 వరకు జెనీవాలోని ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ జ్యూరిస్ట్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. నారీమన్ మృతి పట్ల సుప్రీంకోర్టు న్యాయవాది, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ సంతాపం వ్యక్తం చేశారు. నారిమన్‌ను గుర్తు చేసుకుంటూ, 'మానవ తప్పిదాలకు గుర్రపు వ్యాపారం అనే పదాన్ని ఉపయోగించడం గుర్రాలను అవమానించడమేనని నారిమన్ అన్నారు' అని పేర్కొన్నారు. ఆయన చరిత్రలోని లోతైన రహస్యాలను ఆవిష్కరిస్తూ, మాట్లాడేటప్పుడు, వాటిని తన జ్ఞానంతో సాటిలేని విధంగా అనుసంధానించేవారని గుర్తు చేసుకున్నారు. దీంతోపాటు పలువురు ప్రముఖులు నారిమన్ మృతి పట్ల సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేస్తున్నారు. సీనియర్ న్యాయవాది ఫాలి ఎస్ నారిమన్ (95) మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్ (టీ)' వేదికగా స్పందించారు. అత్యుత్తమ న్యాయవాదులలో నారిమన్ ఒకరని మోదీ పేర్కొన్నారు.

# వందేండ్ల భవిష్యత్‌కు ప్రణాళికలు




(మొదటి పేజీ తరువాయి..)

అనుభవాన్ని రంగరించి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 2050 నాటికి మాస్టర్ ప్లాన్ ఫర్ తెలంగాణ తయారు చేస్తున్నామని, రాష్ట్రం మొత్తం సింగిల్ యూనిట్ గా ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ ఆలోచన అని చెప్పారు. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య డ్రైపోర్టులను ఏర్పాటు చేస్తామని, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయడంతో పాలు అక్కడ అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు ఇలా మౌలిక వసతులన్నీ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. డిఫరెంట్ ఇన్వెస్టర్లను క్లస్టర్లుగా విడగొట్టనున్నామని సీఎం చెప్పారు. జహీరాబాద్‌లో నిమ్స్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిదని, త్వరలో ఏర్పాటు చేయబోతున్నమని సీఎం చెప్పారు. ఇంజినీరింగ్ చదివిన వాళ్లు కూడా 15 వేలకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని, స్కిల్ విషయంలో ఎక్కడో గ్యాప్ ఉందని తాను భావిస్తున్నానని, దానిని పూర్తి చేయడానికి ప్రయత్నించాలని కోరారు. తాము ప్రారంభించబోయే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఇందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఆర్థిక ప్రగతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా.. లాభదాయకంగా ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరాగాంధీ విధానపరమైన నిర్ణయం తీసుకుని ఐడీపీఎల్‌ను ప్రారంభించినందునే ఫార్మా రంగంలో హైదరాబాద్ మెరుగైన స్థితిలో ఉందన్నారు. పాలకుల నిర్ణయాలు, విధానాలు రాష్ట్ర ఆర్థిక పురోగతికి తోడ్పడతాయని చెప్పారు. అవుటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) గురించి గతంలో మాట్లాడితే అవన్నీ అవసరమా అన్నారని.. ఇప్పుడు అదే హైదరాబాద్, తెలంగాణకు లైఫ్‌లైన్‌గా మారిందన్నారు.

## ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం

కెరటం న్యూస్, కొడంగల్-ఫిబ్రవరి21: ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. సీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో తొలిసారి ఆయన పర్యటించారు. కోస్గిలో రూ.4,369 కోట్ల విలువైన 20 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అందులో ప్రధానమైనది రూ.2,945 కోట్లతో నిర్మించనున్న నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం. అనంతరం మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. వారితో ముఖాముఖిలో పాల్గొన్నారు. అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేస్తామని.. ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా పంటల కొనుగోళ్లు చేపడతామని సీఎం తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు పునరుద్ధరిస్తామని చెప్పారు. ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా పంటల కొనుగోళ్లు చేస్తామని తెలిపారు. అనంతరం మెడికల్, నర్సింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, స్పీకర్ ప్రసాద్ కుమార్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎస్ శాంతి కుమారి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# వారంలో రూ.500లకే గ్యాస్ సిలిండర్..

కెరటం న్యూస్, కోస్గి-ఫిబ్రవరి21: వచ్చే వారం రోజుల్లో రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుపై ఆదేశాలు జారీ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం హోదాలో తొలిసారి సొంత నియోజకవర్గం కోడంగల్‌కు రేవంత్ రెడ్డి బుధవారం నాడు వెళ్లారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నారాయణపేట జిల్లా కోస్గిలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ ప్రజలు గుండెల్లో హత్తుకుని ఆదరించడంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇక్కడ నిలబడగలిగా అన్నారు. నాడు పార్లమెంటులో నోరు లేక పోయినా.. పాలమూరులో ఊరు లేకపోయినా కేసీఆర్ ను గెలిపించారు.. ఈ సభా వేదిక నుంచి కేసీఆర్‌ను అడుగుతున్నా.. తెలంగాణకు రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న నువ్వు పాలమూరుకు చేసిందేంటని ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. పాలమూరు జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వని కేసీఆర్‌కు ఓట్లు అడిగే అర్హత లేదని, ప్రజలు ఛీకొట్టినా కేసీఆర్‌కు సిగ్గు రాలేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏం మొహం పెట్టుకుని పాలమూరు జిల్లాకు వస్తారు పాలమూరును ఎండబెట్టి.. కొడంగల్ ను పడావు పెట్టి ఎడారి చేశారంటూ మండిపడ్డారు. అతేగాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే జల దోపిడీ ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. బుధవారం కోస్గీ సభలో ఆయన మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ప్రకటించారు.

ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డిని ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఒక్క ప్రాజెక్టుగానీ, పరిశ్రమగానీ రాలేదన్నారు. అలాంటి పార్టీకి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. జిల్లాలో ఒక్క ఎకరానికి కేసీఆర్ నీళ్లివ్వలేదని.. ప్రజలకు క్షమాపణ చెప్పే ఓట్లడగాలన్నారు. మరికొద్ది రోజుల్లో రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీ హామీలను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో 14 ఎంపీ సీట్లను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలే అని విమర్శించారు. వేల కోట్లు రూపాయలు కాంట్రాక్టర్ల దగ్గర నుంచి కమిషన్లుగా తీసుకున్నారని చెప్పారు. పదేళ్లలో రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. కొడంగల్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. వారం రోజుల్లోనే రూ.500కు గ్యాస్ సింలిండర్ అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు అమలు చేసే దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత కరెంట్ త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనే రైతు రుణమాఫీ కూడా చేపడాతామని తెలిపారు. రైతుభరోసాను పది రోజుల్లో అర్హులం దరికి వేస్తామని చెప్పారు. గతంలో మహబూబ్ నగర్ కు వలస వచ్చి ఎంపీగా పోటీ చేసిన కేసీఆర్ ఇక్కడి ప్రాంతానికి అన్యాయం చేశారని చెప్పారు. ఉమ్మడి పాలన కంటే రాష్ట్రం వచ్చాకే ఎక్కువ అన్యాయానికి గురయ్యామని అన్నారు. చిన్నా రెడ్డి ప్రారంభించిన తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ దూరారని విమర్శించారు. రోజా పెట్టిన రాగి సంకటి తిని రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని హామీ ఇచ్చి వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ను ఛీ కొట్టిన సిగ్గురాలేదని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ పాలమూరులో సభ పెట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ హోదా ప్రకటిస్తామని చెప్పి ఎందకు చేయలేదని ప్రశ్నించారు. నలుగురు బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి ఉండి ఈ రాష్ట్రానికి ఏం తెచ్చారని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే అని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇంకా కాంగ్రెస్ పార్టీ యుద్ధం ముగియలేదని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు వచ్చేల కార్యకర్తలు పని చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి తొలి అభ్యర్థిని ప్రకటించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డిని ప్రకటించారు. వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే దేశ స్థాయిలో తెలంగాణ గొప్పతనం తెలుస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలతోనే కాంగ్రెస్ యుద్ధం అయిపోలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లు గెలిస్తేనే కాంగ్రెస్ యుద్ధం గెలిచినట్లు అవుతుందని చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలన్నారు. వంశీ చంద్ రెడ్డి 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి 78 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొంది తొలిసారి శాసనసభలో అడుగు పెట్టారు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యాడు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయారు.

## ఢిల్లీలో మరోమారు ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి..)

వేలాదిమంది రైతులు బుధవారం ఉదయం ఒక్కసారిగా ముందుకు కదలడంతో వారిని ఆపేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. రైతులు భారీయెత్తున పొ÷-లకెయినర్లు, బుల్ డోజర్లు, జేసీబీలతో ముందుకు కదులుతున్నారు. శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్ద 14వేల మంది రైతులు 1200 ట్రాక్టర్లు, 300 కార్లు, 10 మినీ బస్సుల్లో మోహరించారు. వీరిని అడ్డుకునేందుకు ప్రభుత్వం వేలాదిమంది పోలీసులను రంగంలోకి దింపింది. 23 పంటలకు ఎంఎస్పీ అమలు చేయాలని, కేంద్రం నల్లచట్టాల రద్దు సమయంలో ఇచ్చిన హామీలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై కేంద్రంతో చర్చలు జరిపిన రైతు ప్రతినిధులు బుధవారం ఉదయం 11 గంటల వరకు డెడ్ లైన్ పెట్టారు. అది దాటడంతో రైతులు చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఢిల్లీ సరిహద్దులోని శంభు వద్ద ముండ్ల కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు.

కేంద్ర మంత్రులతో రైతు నేతలు చర్చలు జరిపి, తమ ఆందోళనకు రెండు రోజులు విరామం ప్రకటించిన నేపథ్యంలో రైతులు పంజాబ్- హర్యానా జాతీయ రహదారిపై శంభు, ఖానౌరీ సరిహద్దులవద్ద వేల సంఖ్యలో వేచి చూస్తున్నారు. చర్చలు విఫలమయ్యాయనీ, తమ ఆందోళన కొనసాగుతుందనీ సోమవారమే రైతు నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. తాము శాంతియుతంగా ఢిల్లీలోకి ప్రవేశించాలని భావిస్తున్నా మనీ, తమను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి, తమకు అనుమతి ఇవ్వాలనీ రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ విజ్ఞప్తి చేశారు. కాగా రైతులకు బుల్ డోజర్లు, పొక్లెయినర్లను ఇవ్వకూడదనీ, అలా ఇచ్చినవారిపై క్రిమినల్ కేసులు పెడతామని పోలీసులు హెచ్చరించారు. ఢిల్లీకి ప్రవేశించే రూట్లలో దాదాపు 40 వేల బారికేడ్లు వెలిశాయి. రైతుల ఆందోళన నేపథ్యంలో కేంద్రం పలువురు రైతు నాయకుల సోషల్ మీడియా అకౌంట్లను బ్లాక్ చేసింది. చలో ఢిల్లీ నేపథ్యంలో 1200 ట్రాక్టర్లతో సుమారు 14 వేల మంది రైతులు ఢిల్లీని చుట్టుముట్టారు. ప్రతిఘటించి ఢిల్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారిని నిలువరించేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగిస్తుండటంతో శంభు ప్రాంతంలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఢిల్లీ సరిహద్దు కాశ్మీర్ బార్డర్ ను తలపిస్తోంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా రైతు ప్రతినిధులను ఇవాళ మరోమారు చర్చలకు ఆహ్వానిస్తూ ట్వీట్ చేశారు. ఎంఎస్పీ, పంటల వైవిధ్యం, పంట వ్యర్థాల సమస్య, ఎఫ్ఐఆర్ వంటి అన్ని అంశాలపై ఐదో రౌండ్‌లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. శాంతిని కాపాడుకోవడం ముఖ్యమంటూ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## ఆరు గ్యారెంటీలపై స్పష్టత ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు రావని చెప్పారు. ఆరు గ్యారెంటీలు ఎప్పటి నుంచి అమలులోకి తీసుకొస్తారని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500 ఎప్పటి నుంచి ఇస్తారన్నారు. ఆరు గ్యారెంటీలు అయ్యేది కాదు.. పోయేది కాదని ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో ప్రజలకు చెప్పారా?.. ఆరు గ్యారెంటీలను ఎప్పటి నుంచి.. ఏరకంగా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే బిఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణలు, ప్రత్యారోపణలు చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ఛార్జిషీట్ ప్రకటించింది. ఛార్జిషీట్ల ఆధారంగా కేసులు ఎందుకు నమోదు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఛార్జిషీట్ నిజమైతే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు ఎందులు లేవని ఆయన ఆడిగారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకటే.. రెండు కుటుంబ పార్టీలేనని కిషన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తో పోటీ పడాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో పోటీకి ఎలాంటి అజెండా లేదని చెప్పారు. బిఆర్ఎస్ ఒక్క సీటు రాకున్నా జనానికి వచ్చే నష్టం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ లో అన్ని ఎంపి సీట్లు గెలుస్తున్నామని ఆయన వెల్లడిచారు. కర్నాటకలో 25 సీట్లు బిజెపి గెలవబోతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ 3-4 సీట్లు గెలిచినా రాష్ట్రానికి ప్రయోజనం ఉండదని చెప్పారు. మోడీని మరోసారి ప్రధాని కాకుండా ఎవరూ ఆపలేరని కిషన్ రెడ్డి జోస్య చెప్పారు. తెలంగాణలో అత్యధిక సీట్లు బిజెపి గెలవకుండా ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. అలవికాని హామీలిచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. సోనియా కుటుంబానికి సేవ తప్ప.. హామీల అమలుపై కాంగ్రెస్ కు దృష్టి లేదని చెప్పారు. హమీలు నెరవేర్చడానికి ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణకు సంబంధించినవి కావు.. దేశానికి సంబంధించిన ఎన్నికలని అన్నారు. ప్రజలంతా నరేంద్రమోదీని ఆశీర్వదించాలని కోరారు. మన పిల్లల కోసం, దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం మోదీని ఎన్నుకోవాలని సూచించారు. 2013లో తెలంగాణ సాధన కోసం ఇక్కడ నుంచే ప్రారంభించిన పోరు యాత్ర తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించింది. అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణలో కూడా మార్పు రావడమే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర చేస్తున్నామన్నారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటే.. ఇప్పుడు రాహుల్ గాంధీ తెలంగాణను దోచుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి వాడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్

ప్రభుత్వం రాహుల్ గాంధీకి ట్యాక్స్ కడుతుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదలకు 4 కోట్ల ఇండ్లు కట్టించిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే అవినీతి, కుంభకోణాలే ఉంటాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్? రెడ్డి విమర్శించారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నరేంద్ర మోదీ దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో మోదీ ప్రభుత్వం అణచివేసిందన్నారు. పేద ప్రజల కష్టాల తీర్చడానికి నరేంద్ర మోదీ పని చేస్తున్నారని చెప్పారు. దేశంలో కరెంటు కోతలు, ఎరువుల కొరతలు లేవని కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అలివి కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి కరెంటు బిల్లులు కట్టొద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అతీగతీ లేదని విమర్శించారు. తాను రాగానే రైతులకు రుణమాఫీ, ఎకరానికి రూ.15,000, మహిళలకు రూ.2500 ఇస్తా అని చెప్పారు. మహాలక్ష్మీ లేదు.. మహారాజు లేదు.. వాళ్లు మాత్రం కుర్చీలో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ, అవినీతి, ప్రజలను మోసం చేసే పార్టీలని ఆరోపించారు.

# ఖమ్మం ఖిల్లాకు సరికొత్త సొబగులు



(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)
నగరం నడిబొడ్డున ఎళ్ళా చిరిత్ర కలిగిన ఖమ్మం ఖిల్లాను మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు డిపిఆర్ రూపొందించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్కియాలజీ, పర్యాటక శాఖ అధికారులతో ఖమ్మం ఫోర్టు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా నిపుణులైన కన్సల్టెంట్లతో మౌళిక సదుపాయాలు ఖమ్మం ఖిల్లాలో రోప్‌వే, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, ఫుడ్‌కోర్టు, మెట్ల రైలింగ్, లైటింగ్, గజిబోస్, సీటింగ్ బేంచీలు, విద్యుత్ సరఫరా కోట ప్రాంత పరిరక్షణతో కూడిన ఇతర పర్యాటక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి అన్నారు. ఆర్కియాలజీ అండ్ మ్యూజియం శాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఇంజీనర్లు రామకృష్ణ, శ్రీదర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# ఈవీఎంలపై అవగాహన ఉండాలి..

(ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస)
రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఈవియం కమీషనింగ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కె.శ్రీరామ్, మదన్ గోపాల్‌లు తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి మాస్టర్ ట్రైనర్స్, పి.ఓ, ఏపిఓలకు బ్యాలెట్ యూనిట్, వి.వి.ప్యాట్, కంట్రోల్ యూనిట్‌ల అమరిక, పనీతీరు, మాక్‌పోల్, పోలింగ్ సమయంలో వచ్చే సమస్యలపై అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు పోలింగ్, మాక్‌పోలింగ్ సమయంలో నిర్వర్తించవలసిన విధులు, నింపవలసిన పత్రాలపై వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణకు సంబంధించి



అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, మాస్టర్ ట్రానర్స్, పి.ఓలు, ఏపిఓలు తదితరుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మాటూరుకు పలువురు నివాళులు

(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)
సిపిఎం సీనియర్ నాయకులు మాటూరు రాం చంద్ర రావు మృతదేహం సందర్శించి పలువురు నివాళులు అర్పించారు. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్, ఎం సుబ్బారావు, బుగ్గవీటి సరళ, బండి రమేష్,సిఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విస్ణు, కళ్యాణం వెంక టేశ్వర రావు, గడ్డం లింగ మూర్తి,మున్సిపల్ మాజీ చైర్మన్ షమినా, మైనార్టీ నాయకులు ఎం ఏ ఖయ్యుమ్, ఎస్ కె బాబు ఎ ఐ టిసి నాయకులు శింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, ఐద్వా నాయకులు ఎం లక్ష్మి, కార్పొరేటర్ లు ధనాల రాధ, వడ్డెలి లెనిన్ చౌదరి, సిపి యం నాయకులు నవీన్ రెడ్డి, మోటమర్రి జగన్ మోహన్ రావు, భారతి,



గోపి,రాం చందర్ రావు,మర్రి బాబు రావు, లక్ష్మి నర్సయ్య, విప్లవ కుమార్, కాంగ్రెస్ నాయకులు వనం నరసింగ రావు,మాజీ ఎంపిపి మచ్చా లక్ష్మి,బ్రాహ్మణ సంఘం నాయకులు వి ఎల్ నరసింహ రావు,రావుల పాటి శ్రీనివాస రావు, కోసురు ప్రసాద్, సురవజ్జు ల వాసు తదితరులు ఉన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన మాజి మంత్రి పువ్వాడ

(ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్)
రాజ్యసభ ఎన్నికల్లో తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వద్దిరాజు ని హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గారి నిర్ణయం మేరకు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికై పెద్దల సభకు వెళ్ళడం చాలా సంతోషంగా ఉందని వివరించారు.



# క్రమశిక్షణ పట్టుదలతో చదివి పదిలో మంచి ఉత్తీర్ణత సాధించండి



**ఎంఈఓ సున్నం సమ్మయ్య**

(కెరటం న్యూస్ ఫిబ్రవరి 21 దుమ్ముగూడెం)
క్రమశిక్షణ పట్టుదలతో ఇష్టపడి చదివి త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో పదికి పది మార్కులు సాధించాలని ఇది మూడు మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య విద్యార్థులను కోరారు పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారంప్రధానోపాధ్యాయులు ఏ వి రామారావు అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి సున్నం, సమ్మయ్య, పాల్గొన్నీ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాపం సాధించి పాము చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టడమే కాక వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతి లోకి రాబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పాఠశాలలో కొత్త విద్యార్థులు చేరేందుకు దోహదపడాలని విజ్ఞప్తి చేశారు గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన అనేకమంది విద్యావంతులుగా ఉద్యోగస్తులుగా మేధావులుగా ఎదిగారని అన్నారు భవిష్యత్ లో పాఠశాల బాగోగులు కోసం అహర్నిశలు శ్రమించి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచు విధంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియచేశారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు మిగిలిన తరగతుల విద్యార్థినీ విద్యార్థులు కరచాలనలు ఆ లింగనాలు చేసుకుంటూ పాఠశాలను వదిలి వెళ్ళిపోతున్నందుకు ఒకింత బాధను వ్యక్తపరుస్తూ వీడ్కోలు పలికారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో ఆడి పాడి ఆహ్లాదంగా గడిపారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ సి ప్రభాకర్ ఎస్ ఎం సి సభ్యులు షేక్ హుస్సేన్ అహ్మద్, సరిత, గ్రామస్థులు యలమ%శీ% చి,శ్రినుబాబు, బైరెడ్డి, సతీష్ , నక్క, సత్యనారాయణ, కరుకు, నర్సింహారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు బృందం పాల్గొన్నారు



# చర్ల ఏకలవ్య మోడల్ పాఠశాలలో సంత్ సేవాలాల్ వేడుక జరిపిన వారిపై చర్య తీసుకోవాలని

**భద్రాచలం ఐటిడిఏ పిఓపి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదు**

(కెరటం న్యూస్ ఫిబ్రవరి 21 దుమ్ముగూడెం)
చర్ల ఏకలవ్య మోడల్ పాఠశాలలో సంత్ సేవా లాల్ వేడుకను జరిపిన పాఠశాల యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం ఐటి డిఏ పిఓ ప్రతిక్ జైన్ కి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్తు డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర మాట్లాడుతూ ఐటీడీఏ పీవో ప్రతి క్ జైన్ కి ఫిర్యాదు చేసిన సందర్భంగాసంత్ సేవాలాల్ జరపమని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గా మీరు అనుమతి ఇచ్చారా ఆదేశాలు జారీ చేశారా . అని ఐ టి డి ఏ పి ఓ ని కోరగా .దానికి పి.ఒ. స్పందిస్తూ అలాంటి



అనుమతి ఏమీ ఎవరికీ ఇవ్వలేదని కమిటీ కి చెప్పడం జరిగింది.డి మల్లుదొర తెలిపారు. ఆదీ వాసీ ఉపాధ్యాయులకు గురుకుల విద్యా సంస్థలలో ఆదీవాసీ పండుగలు జరుపుకోవడానికి మనసు రాదు కానీ విద్యార్థులమధ్య చిచ్చు పెట్టడానికి మతాలరంగు పులుముకుంటూ ఆదీ వాసీ సాంప్రదాయాలకు చెందని పండుగలు జరిపిస్తూ విద్యార్థుల మెదడులో మతవైసమ్యాలను నింపుతున్నారని విమర్శించారు.తెలంగాణాకు సంభందించి ఎటువంటి చరిత్ర లేని కర్ణాటక రాష్ట్రానికి చెందిన సంత్ సేవాలాల్ జయంతిని గురుకుల పాఠశాలలలో ఉపాధ్యాయులు జరిపి స్తూ ఆదీవాసీ విద్యార్థులను విడదీసి కులాలమధ్య కుంపటిపెడుతున్నట్లు బావించాల్సి వస్తుందనీ అన్నారు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై అధికారులు. సరైన చర్యలు తీసుకోనందునే ఈ సంఘటనలు మళ్లీమళ్లీ పునరావృతం అవుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు సంఘటన పై పూర్తిస్థాయి విచారణ జరిపి పాఠశాల ప్రిన్స్ పల్,ఉపాద్యాయులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ రేసు ఆదినారాయణ మూర్తి, ఉపాధ్య క్షులు రేసు తిరపతిరావు,శ్యామల గోవింద్, పెనుబలి గంగరాజు,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో సీతారామచంద్ర స్వామి వారికి కళ్యాణం



(కెరటం న్యూస్ ఫిబ్రవరి 21 దుమ్ముగూడెం)
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పర్ణశాల.శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం పునర్వసు నక్షత్ర సందర్భంగా స్వామి వారికి కళ్యాణం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా, విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం యూతో ప ధారణ కంకణ ధారణ యజ్ఞోపవీత ధారణ, స్వామివారి అమ్మవారి ప్రవరలు, మధుపర్కాలు, మహా సంకల్పం మంగళాష్టకాలు జిలకర బెల్లం సమర్పించి. మాంగల్య పూజ మాంగల్య ధారణ స్వామివారికి అమ్మవారికి తలంబ్రాలు కార్యక్రమం నిర్వహించారు మంగళ హారతి అనంతరం స్వామి వారినీ మధ్యాహ్న తిరువారాధన, మహా నివేదన జరిపి భక్తులకు స్వామివారి దర్శనాలు విశేష ప్రసాదం భక్తులకు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు, శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు, పరిచారకులు, భరత్ కుమార్ ఆచార్యులు, సిస్టం ఆపరేటర్ అనిల్ కుమార్ ఆలయ ఇన్చార్జి ప్రసాద్ , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# పేకాట రాయుల్లను అరెస్టు చేసిన దుమ్ముగూడెం పోలీసులు

(కెరటం న్యూస్ ఫిబ్రవరి 21 దుమ్ముగూడెం)
మండల పరిధి బుర్ర వేముల గ్రామ శివారు పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను దుమ్ము గూడెం పోలీసులు బుధవారం పట్టుకున్నారు బుర వేముల గ్రామ శివారులో విచ్చలవిడిగా జోరుగా పేకాట ఆడు తున్నారన్న విశ్వనీయ సమాచారంతో దుమ్ముగూడెం పోలీసులు బుర్రవేముల గ్రామ శివారులో పేకాట శిబిరంపై దాడి చేశారు ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు పట్టు పడగా మిగతా వారు అక్కడి నుండి పారిపో యినట్లు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ 4000 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు పేకాట కార్డ్స్ నీ స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు

# విద్యారంగంలో సంస్కరణలు తేవాల్సిన అవసరం ఉంది

**రాష్ట్ర వ్యవసాయ , సహకార , మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్
గత పాలకుల హయాంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ అస్తవ్యస్తమైనదని , అందు కొరకు విద్యారంగంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఉత్తమ సంస్కరణలను తీసుకువచ్చి ప్రభుత్వ బడులను బలోపేతం చేసి పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని వ్యవసాయ , సహకార , మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు . స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పి.ఆర్.టి.యు తెలంగాణ జిల్లా ప్రతినిధులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి త్వరలో జరగబోయే పి.ఆర్.టి.యు అభినందన సభకు ఆహ్వానించారు దీంట్లో భాగంగా పిఆర్టియు నూతన సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు . అనంతరం కాంట్రాక్ట్ టీచర్లు మరియు స్కావెం జర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి తుమ్మ లకు విన్నవించారు . మంత్రివర్యులు సానుకూ లంగా స్పందించి వీలైనంతవరకు తమ సమస్య



లను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తాం అన్నారు అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు మట్ట శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి కొమ్మినేని అనిల్ కుమార్ , రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీమతి చావా శ్రీదేవి , జిల్లా నాయకులు పుసులూరి ఉపేందర్ , సామినేని మంగయ్య , ఎస్కే కుదుస్ , కాంట్రాక్ట్ టీచర్ల జిల్లా ప్రతినిధి రమాదేవి , కల్పన మరియు స్కావెంజర్లు పాల్గొన్నారు . మంత్రి వెంట సాధు రమేష్ రెడ్డి , పిఏ బోడపూడి రంజిత్ తదితరులు ఉన్నారు .

# జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

(హైదరాబాద్,
కెరటం న్యూస్)
మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో తాజాగా చేపట్టిన మాదిగల జోడో యాత్ర వాల్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. పిడమర్తి ఆధ్వ ర్యంలో నాయకులు మంత్రిని ఆయన నివాసంలో కలిసి..యాత్ర గురించి వివరిం చారు. మాదిగల పంతం..కేంద్రంలో బీ జే పీ అంతమని తెలిపారు. కేంద్రం మాదిగలను



విస్మరిస్తోందని, మాదిగ జాతిని మేలుకొలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా..మంత్రి పొంగులేటి స్పందిస్తూ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక చైర్మన్ ఒక్కలగడ్డ సోమచంద్రశేఖర్, నరేష్ పాల్గొన్నారు.

# జీవితానికి అన్వయిస్తూ విద్యా బోధన జరగాలి

మధిర, కెరటం న్యూస్
బుధవారం సిరిపురం కాంప్లెక్స్ సముదాయ పాఠశాల ల సమావేశం ను %+ూ% సిరిపురం నందు కాంప్లెక్స్ ఛైర్మెన్ సీహెచ్ మురళీమోహన్ అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా మండల నోడల్ ఆఫీసర్ ముప్వ వెంక టేశ్వరరావు హాజరై అకడమిక్ సంబందించిన అన్ని విషయాల పై అవగహన కలిపించడం జరిగింది.. ఈ సామావేశం లో మాదిరి పాఠ్యసం ను ఎం. నాగమణి 4 వ తరగతి గణితం ను చక్కగా బో ధించారు.. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు %ఎష్ట్ర%. మురళీమోహన్ మాట్లాడుతూ అన్ని



పాఠశాలలు లో విద్యార్థులకు నిజ జీవితానికి అన్వయిస్తూ బోధన జరగాలని తెలియచేసారు.. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కె. బాబురావు, అసిస్టెంట్ సెక్రెటరీ సత్యనారా య ణ రెడ్డి, సముదాయ పాటశాల హెడ్ మాస్టర్స్ మరియు ఉపాధ్యాయుని, పాల్గొన్నారు..



# తరిగిపోతున్న ప్రాణదాతల ఆయుష్షు

- తీవ్ర మానసిక ఒత్తిడిలో వైద్యులు
- జాతీయ, అంతర్జాతీయ సర్వేల్లో వెల్లడి
- నాసా, ఇస్రో శాస్త్రవేత్తల కన్నా 10 రెట్లు ఒత్తిడిలో వైద్యులు
- డాక్టర్ల ఆయుష్షు 18శాతం తగ్గిందన్న కేరళ ఐఎంఏ
- ఆత్మహత్యల్లో సాధారణ ప్రజలకన్నా 2.5 రెట్లు అధికం
- తాజాగా దేశంలో ఒకే రోజు నలుగురు వైద్యుల మరణాలు
- 37.2 శాతం మంది వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల ఆలోచనలు..
- 40 ఏండ్ల లోపు వయసున్న 13 శాతం మంది వైద్య విద్యార్థులకు తప్పని గుండెపోటు

**(వనం నాగయ్య, కెరటం న్యూస్)**

మన గుండెల మీద స్టెత్ పెట్టినప్పుడు..మందుల చీటీ రాసినపుడు..సూది మందు వేసినపుడు..చెయ్యెత్తి ఎక్స్‌రే ఫిల్మ్‌ను చూసినపుడు..ఆపరేషన్ బల్లమీద మరేం పర్వాలేదుని రోగికి ధైర్యం చెప్పినప్పుడు..డిశ్చార్జీ సమయంలో ఇక నుండి జాగ్రత్తగా ఉండండి..అని భుజంపై చెయ్యేసి చెప్పినప్పుడు..మన కండ్ల ముందు వైద్యుని రూపంలో ఉన్న ఒక దేవుడినే చూస్తాం.. అందుకే వైద్యో నారయణోహరి: అంటారు. మరి అలాంటి దేవుళ్లే అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతుంటే..? ఆత్మహత్యలకు పాల్పడుతుంటే..? రోడి ప్రాణం నిలిపే వైద్యుల ఆయుష్షు 18 శాతం తగ్గిపోతుంటే..? ఇప్పుడు దేశ వ్యాప్తంగా గుండెల్ని పిండేస్తున్న కఠోర వాస్తవమిది. తీవ్రమైన మానసిక ఒత్తిడిలో వైద్యులు, వైద్య విద్యార్థులు వారి ఆయుష్షును కోల్పోతున్నారని సర్వేల్లో తేటతెల్లమైన సంచలన విషయాలు కుంగదీస్తున్నాయి. 40 ఏండ్ల లోపు వయసున్న వైద్య విద్యార్థులకు గుండెపోటు వస్తోందనీ, ఏకంగా 37.2శాతం మంది వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల ఆలోచనలు రేకెత్తుతున్నాయన్న సర్వే నివేదికలు అవాక్కయ్యేలా చేస్తున్నాయి.. నడిచే దేవుళ్లుగా చెప్పుకునే వైద్యులు, వైద్య విద్యార్థులు ఇంతటి మానసిక సంఘర్షణకు గురవుతున్నారనడానికి సరిగ్గా వారం రోజుల్లో మన దేశంలో నలుగురు వైద్యులు ఆత్మహత్యల రూపంలో, గుండెపోటు రూపంలో తనువు చాలించడమే సజీవ సాక్ష్యమని మానసిక వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**నాసా, ఇస్రో శాస్త్రవేత్తల కన్నా 10 రెట్లు ఒత్తిడిలో వైద్యులు**

ప్రాణదాతలుగా చెప్పుకునే వైద్యులు ప్రస్తుతం ఒక్క భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మానసిక ఒత్తిడిని కలిగి ఉన్నట్టు సర్వేలు చెపుతున్నాయి. అది ఎంతలా అంటే అంతరిక్ష నౌకలను ప్రయోగించే నాసా లేదా ఇస్రో శాస్త్రవేత్తల కంటే వైద్యులు 10 రెట్లు ఎక్కువ ఒత్తిడిని పొందుతున్నారని అంచనా వేయబడిరది. ఈ క్రమంలోనే వైద్యుల జీవితకాలం 18శాతం తగ్గిందని ఐఎంఏ కేరళ ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాక భారతీయ వైద్య విద్యార్థులలో ఆత్మహత్యల రేటు సంవత్సరానికి 30/100000 మెడికల్ యుజీ, పీజీ విద్యార్థులు. సాధారణ జనాభా కంటే 2.5 రెట్లు ఎక్కువగా నిర్ధారించారు. దాదాపు 27 శాతం మంది వైద్య విద్యార్థులు డిప్రెషన్‌కు సంబంధించిన ప్రమాణాలను కలిగి ఉన్నారు, అయితే వారిలో 16 శాతం కంటే తక్కువ మంది చికిత్స పొందారని నివేదికలు చెపుతున్నాయి.

**40 ఏండ్ల లోపు వయసున్న 13 శాతం మందికి తప్పని ప్రమాదం..**

ఇటీవల అమెరికన్ పరిశోధన ప్రకారం, 30 ఏళ్ల మధ్య నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారిలో ఆకస్మిక గుండె స్థంబనలో 13శాతం పెరుగుదల ఉన్నట్లు గమనించబడిరది. 2023లో 787 మంది ఉత్తర భారత వైద్య విద్యార్థుల సర్వేలో 37.2 శాతం మంది ఆత్మహత్య ఆలోచనలు, 10.9 శాతం మంది ఆత్మహత్య ప్రణాళికలు కలిగి ఉన్నారు మరియు 3.3 శాతం మంది ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. ఇటీవల జరుగుతున్న వైద్యుల వరుస మరణాలు కలవర పాటుకు గురిచేస్తున్నాయి. కోవిడ్ సమయంలోనూ ప్రపంచ వ్యాప్తంగా సుమారు లక్షన్నర మంది వైద్య నిపుణులు తమ విలువైన ప్రాణాలను కల్పోయారన్న చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా మరికొన్ని సందర్భాల్లో కొందరు వైద్యుల్లోని వ్యాపార ధోరణి, రోడి నాడి పట్టే దగ్గర నుండి ఆపరేషన్, డిశ్చార్జీ వరకూ అంతా ప్రతీదీ వ్యాపార ధోరణిలో చూడటంలాంటి అవలక్షణాలు ప్రజల్లో వైద్యుల పట్ల చులకన భావం కలిగిస్తున్నాయన్న చర్చ జరుగుతోంది. ఒకరిద్దరి చర్యల వల్ల యావత్ వ్యవస్థను నిందించే వారూ ఉన్నారు.

**వారం రోజుల్లో నలుగురు వైద్యుల మరణాలు..**

ఇటీవల దేశంలో జరుగుతున్న వైద్యులు, వైద్య విద్యార్థుల మరణాలను గమనిస్తే భయంకరమైన నిజాలు వెల్లడి అవుతున్నాయి. ప్రధానంగా కర్నూలులో అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ శ్రవణ్ సరిగ్గా నాలుగు రోజుల కిందట తెల్లవారుజామున గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. 2 రోజుల క్రితం శ్రవణ్ ఇచ్చిన కొన్ని ఇంట్రా ఆపరేటివ్ సమస్యల కారణంగా, ఇంట్యూబేట్ చేయబడిరది వెంటిలేటర్‌కి కనెక్ట్ చేయబడిరది.. 2 రోజుల నుండి అతను వెంటిలేటర్ రోగిని పర్యవేక్షిస్తున్నాడు. నిన్న రాత్రి వైద్యులు పేషెంట్ అటెండర్ల మధ్య వాగ్వాదం జరిగింది, రోగి మెరుగుపడకపోవడంతో ఉన్నత కేంద్రానికి వెళ్లడానికి నిరాకరించారు. వారు రోగిని తిరిగి వాకింగ్ చేయాలనుకుంటున్నారు. వారు రాత్రి కూడా ఇంటికి వెళ్లడానికి అనుమతించలేదు. కాబట్టి సర్జన్, మత్తుమందు నిపుణుడు హాస్పిటల్ మేనేజ్‌మెంట్ రాత్రికి రాత్రే ఉండిపోయారు. అర్ధరాత్రి శ్రవణ్‌కి ఏదో పొట్టలో పుండ్లు వచ్చిందని అనుకుని కొంత అసౌకర్యంగా అనిపించింది. అందుకే పాంటాప్ ఇంజక్షన్ తీసుకుని నిద్రపోయాడు.. తెల్లవారుజామున నిద్ర లేవలేదు. తమిళనాడులో 48 గంటల్లో 4 యువ డైనమిక్ వైద్యుల మరణాలు భారతదేశం అంతటా డాక్టర్లు, నర్సుల్లో అనేక ప్రశ్నలను లేవనెత్తాయి. డాక్టర్ గౌరవ్ గాంధీ 41 సంవత్సరాల యువ డైనమిక్ కార్డియాక్ సర్జన్, డాక్టర్ విజయ్ సురేష్ కన్నా, 38 సంవత్సరాలు, యువ చురుకైన ఎండీ వైద్యుడు, చెన్నైలోని స్టాన్లీ మెడికల్ కాలేజీకి చెందిన 46 ఏళ్ల యువ తెలివైన ఈఎన్ టీ సర్జన్ డాక్టర్ సతీష్ కుమార్ మరియు 24 ఏళ్ల ఫైనల్ ఎంబీబీఎస్ మెడికల్ విద్యార్థి దనుష్ కూడా తమ తమ ఆసుపత్రుల్లో చురుకుగా విధులు నిర్వర్తిస్తున్నప్పుడు హఠాత్తుగా మరణించారు. వారంతా ఫిట్‌గా ఉన్నారని, అథ్లెటిక్‌గా ఉన్నారని పొగతాగడం లేదా మద్యం సేవించరు. వీరి మరణంతో ప్రజలు దిగ్భ్రాంతి చెందారు, భయపడ్డారు.

**ఒత్తిడి, పనిభారం మృత్యు ఒడిలోకి నెడుతున్నాయి...**

**డా. కంభంపాటి నారాయణ రావు,**

**ఐఎంఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు**



ఇటీవల దేశంలో చోటుచేసుకుంటున్న మరణాలు చాలా బాధాకరం. పనిభారం, మానసిక సంఘర్షణ దీనంతటికీ కారణం. చనిపోయిన వైద్యులెవరూ మద్యం, సిగరెట్ అలవాట్లు లేవు. కానీ ఎక్కువగా పనిభారం, ఒత్తిడి కారణమని తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో హాస్పిటళ్ల నిర్వహణ, ఆర్థిక సమస్యలు, హాస్పిటళ్ల నిర్వహణ భారం, అధిక ఖర్చులు, రుణభారం, హాస్పిటళ్లపై రాజకీయ నాయకుల జోక్యం, ఇబ్బందులు ఇలా అనేక రకాల సమస్యలు డాక్టర్లను కుంగదీస్తున్నాయి. అందుకే మానసిక రుగ్మతలకు గురవుతున్నారు. అందుకే ఖమ్మం జిల్లాలోనూ హాస్పిటళ్లపై దాడులు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అలాంటివి తట్టుకునేందుకు గాను త్వరలో కొందరు సీనియర్ వైద్యులతో కూడిన గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేస్తాము. వైద్యులు, హాస్పిటళ్ల నిర్వాహకులుగా ఉన్న వైద్యులు మానసిక సంఘర్షణకు లోను కాకుండా వారికి మద్దతుగా నిలిచేందుకు ఐఎంఏ ఒక కార్యాచరణను ప్రకటించి అమలుచేస్తాం.

# ప్రజారక్షణలో పోలీసుల పాత్ర చాల కీలకమైంది

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)**

ప్రజారక్షణలో పోలీసుల పాత్ర చాల కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల తొమ్మిది నెలల పోలీస్ శిక్షణలో భాగంగా బుధవారం రామగుండం, వికారాబాద్,నారయణపేట్ జిల్లాల నుండి ఖమ్మం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రానికి చేరుకున్న193 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీసు యూనిఫాం సమాజంపై జవాబుదారీతనం పెంచుతుందన్నారు. శిక్షణ ఆనంతరం రోజువారీ సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం క్షేత్రస్థాయిలో విధినిర్వహణ చేయాల్సి భాద్యత




ఉంటుందన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న మీరందరూ..సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావలని అన్నారు. నేరాల నియంత్రణ ,టెక్నాలజీ వినియోగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు వుందని అన్నారు. అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్క ట్రైనీ కానిస్టేబుల్ గుర్తుంచుకోవాలన్నారు.శిక్షణ కాలంలో ఇండోర్, అవుట్ డోర్ అన్ని అంశాలను క్రమపద్ధతిలో నేర్చుకొని తొమ్మిది నెలల శిక్షణను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం వున్న పోలీస్ శాఖలో చేరిన సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని అన్నారు.ప్రజల ఆత్మగౌరవం భగం కలగకుండా సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలతో మంచి నడవడిక అలవాటు చేసుకోవాలన్నారు.ఈ శిక్షణ కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు, నైపుణ్యత కలిగిన ఫాకల్టీ మంచి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్ , ఎస్ బి ఏసీపీ ప్రసన్న కుమార్ , ఏ ఓ అక్తరూనీసాబేగం, ఆర్ ఐ లు తిరుపతి, కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సిఐలు అంజలి, వెంకన్న, ఉదయకుమర్ పాల్గొన్నారు.

# దేశభక్తి కలిగిన సంఘం డివైఎఫ్ఐలో సభ్యులుగా చేరుదాం

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్**

**(ఖమ్మం, కెరటం న్యూస్)**

భారత ప్రజాతంత్ర దినోత్సవ డివైఎఫ్ఐ దేశభక్తియుతమైన సంఘమని సంఘంలో సభ్యులుగా చేరి దేశాలు రక్షించుకుందామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ యువతకు పిలుపునిచ్చారు...డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా పిలుపులో భాగంగా స్థానిక ఖమ్మం 1టౌన్ ప్రాంతంలో డివైఎఫ్ఐ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తితో , స్వతంత్ర సమరయోధుల ఆశయాలను పునికి పుచ్చుకొని పనిచేస్తున్న సంఘం డివైఎఫ్ఐ అని , 1970 పంజాబ్లో లుతియాన లో నవంబర్ 1 2 3 తారీకు ఏర్పడిన సంఘం ఆనాటి నుంచి ఈనాటి వరకు యువజన ఉద్యమం కోసం అనేక త్యాగాలు చేస్తూ వచ్చిందని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. తీవ్రవాదం ,మతోన్మాదానికి వ్యతిరేకంగా, దేశాన్ని రక్షించుకునే దానికోసం దేశాన్ని విభజించవద్దని, అందరికీ విద్య అందరికీ ఉపాధి కావాలని, ర్యాగింగ్ యూటిజింగ్ కు వ్యతిరేకంగా, అర్హులైన వాళ్లందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని , దేశంలో రాష్ట్రంలో ఇయర్ క్యారెక్టర్ ప్రకటించాలని ఇలా అనేక సమస్యల మీద పోరాటాలు చేసినట్టు ఆయన సందర్భంగా గుర్తు చేశారు.ఈ పోరాటాల్లో, ఉద్యమంలో అనేకమంది నాయకులను కార్యకర్తలను కోల్పోయినట్లుగా ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. దాదాపుగా 636 మంది నాయకులు కార్యకర్తలు డివైఎఫ్ఐ కోల్పోయిందని ఆయన అన్నారు. అలాంటి దేశభక్తి కలిగిన సంఘంలో సభ్యులుగా చేరి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు చాలా పార్టీలో సంఘాలు దేశం ,దేశభక్తి అని



మతం పేరుతో రెచ్చగొడుతున్నారని వారికి దూరంగా యూత్ కదలాలని ఆయన అన్నారు. ఈనాడు దేశభక్తి గురించి మాట్లాడుతున్న పార్టీలు సంఘాలు ఆరోజు ఎక్కడున్నాయి అని ప్రశ్నించారు. అందుకే యువత సక్రమమైన మార్గం నడిపించేందుకు పోరాడుతున్న సంఘంలో సభ్యులుగా చేరాలని,ఆ సంఘం డివైఎఫ్ఐ అని ఆయన సందర్భంగా అన్నా రు ఫిబ్రవరి 20 నుంచి మార్చి ఐదో తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా సభ్యత క్యాంప్నని నిర్వహిస్తున్నట్లుగా అన్ని గ్రామ మండల కమిటీలు సభ్యత క్యాంపియన్ లో పాల్గొనని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వం క్యాంపియన్ ఖమ్మం వన్ టౌన్ లో తుమ్మలగడ్డ, చర్చి కాంపౌండ్, జడ్పీ సెంటర్ ,బోనకల్ క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి శ్రీను, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు రావులపాటి నాగరాజు, డివైఎఫ్ఐ నాయకులు షేక్ నాగులు మీరా, రెహమాన్ ,అజ్మీర్, రమణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి

- ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు
- కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి
- థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి
- ఈ నెల 26న కొత్త గూడెంలో సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న భట్టి విక్రమార్క
- సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్ కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు
- సింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

**(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)**

సింగరేణి కాలరీస్ లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి ఛైర్మన్ అండ్ ఎం.డీ బలరామ్ నాయక్ ను ఆదేశించారు.

సింగరేణి లో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగర్‌రేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్, ఇతర అధికారులతో డిప్యూటీ సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఏలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన వారమవుతామని తెలిపారు. ఇప్పటి వరకు కోల్ ఇండియాలోనూ ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకులతోనూ ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీ.ఎండి బలరామ్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటి సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటి సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్ లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం



తరఫున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్యావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలపై రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్ల ను జారీ చేస్తున్నామని ఆసంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎంతో భేటీ అనంతరం హైదరాబాద్ సింగరేణి భవన్ లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. వారసుల వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలపై అన్ని చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పర్సనల్) శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్ ను ఆదేశించారు. కొత్తగూడెం సోలార్ ప్లాంట్ ప్రారంభం పనులను, అలాగే హైదరాబాద్ అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

## భట్టి విక్రమార్క కృషితో మంజూరైన రోడ్లకు శంకుస్థాపన

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

బుధవారం మధిర మండలం ఆత్కూరు గ్రామం లో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన పది లక్షల రూపాయల ఎన్.ఆర్. ఈ.జీ. ఎస్ నిధులతో.. ఆత్కూరు గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది. మధిర ఎంపీపీ మొండెం లలిత మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మరియు గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి రోడ్ల పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, పగిడిపల్లి దేవిడ్, బొల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు బల్లెపోగు సత్యానందం, మీనుగు చైతన్య పంచాయతీ కార్యదర్శి కిరణ్, మీనుగు వెంకటేశ్వర్లు,





అంకె వేలాద్రి. కంభంపాటి వీరయ్య, కంచపొగు లాజర్ అంకె వేలాద్రి సత్యనారాయణ, అంకె శ్రీనివాసరావు, కంటిపూడి దావీద్, మొదలగు వారు పాల్గొన్నారు